A-03/124

ment, Assur[illegible]

[illegible] Table of the House;

THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

OFFICIAL REPORT

Fourty-fifth day of the second Session of the Andhra Pradesh Legislative Assembly.

Monday, the 22nd July, 1963.

The House met at four of the Clock.

(*Mr. Speaker in the Chair*)

ANNOUNCEMENT.

Re: Release of Sarvasri Prasad Rao, Koratla Satyanarayana and G. Bapanayya, M.L.As.

Mr. Speaker.—I am to announce to the House that Sri Prasada Rao and Sri Koratala Satyanarayana, Members of the Andhra Pradesh Legislative Assembly were released from the Central Prison on 2-7-1963. Sri G. Bapanayya, Member of the Andhra Pradesh Legislative Assembly, who was on one month's parole from 23-6-1963 was also released on 2-7-1963. Let me hope that the Government will find their way to release the other prisoners also as soon, as possible.

ORAL ANSWERS TO QUESTIONS.

JOINT STAFF COUNCIL.

1803—

*4459 *Q.—Sri A. P. Vajravelu Chetti* (*Kuppam*):—Will hon. the Chief Minister be pleased to state:

(*a*) whether the Government constituted a Joint Staff Council in the State;

(*b*) if so, what are its functions; and

(*c*) the work turned out by it till now?

[*The Minister for Finance and Co-operation deputised the Chief Minister and answered the questions*].

The Minister for Finance and Co-operation (*Sri K. Brahmananda Reddy*) :—

(*a*) Yes Sir.

(*b*) The main functions of the Andhra Pradesh Civil Services Joint Staff Council are as follows :

(*a*) to utilise the ideas and experience of the Staff in connection with the discharge of their duties in the [illegible] ;

(*b*) to secure to the [illegible] for the determination [illegible] duties are carried out ;

(*c*) to assist in determining the general [illegible] conditions of service, e.g., [illegible] tenure, remuneration and [illegible] ;

(*d*) to encourage the further education [illegible] training in administration and [illegible] ;

(*e*) to suggest measures for improving [illegible] ncy and methods of work and the provision [illegible] consideration of suggestions by staff on this [illegible]

(*f*) to evolve schemes for [illegible] n.

(*g*) Since its inception the Andhra [illegible] Joint Staff Council, held eleven meetings and passed several resolutions concerning various subjects including conditions [illegible] of Dearness Allowance, grant of holidays, hours of work, starting of consumer's Co-operative Societies, etc.

శ్రీ ఎ.పి. వజ్రవేలు శెట్టి :—ఈ కౌన్సిల్ యొక్క [illegible] ఎం [illegible] సభ్యుల యొక్క పేర్లు చెబుతారా?

శ్రీ కె. బ్రహ్మానంద రెడ్డి :—ఆ వివరాలు నా వద్ద లేవు.

శ్రీ టి. కె. ఆర్. శర్మ (కర్నూలు) :—[illegible] యింట్ స్టాఫ్ కౌన్సిల్ పాస్ చేసే తీర్మానాలను పూర్తిగా అమలు జరిపే బాధ్యత ప్రభుత్వం తీసుకొంటుందా?

శ్రీ కె. బ్రహ్మానంద రెడ్డి :—డిస్కస్ చేసి సాధ్యమైనంత వరకు ఒప్పు కొంటుంది. ఇప్పుడు వారు 124 తీర్మానాలను పాస్ [illegible]. వాటిలో [illegible] తీర్మానాలను ప్రభుత్వం అంగీకరించింది. 10 పార్ట్‌లీ అంగీకరించింది. 15 ఒప్పుకోలేదు. 21 ఇంకా ఆలోచనలో వున్నాయి. (4 no action was considered necessary)

శ్రీ వి. శ్రీకృష్ణ (మంగళగిరి) :—జాయింట్ స్టాఫ్ [illegible] చేసిన తేదీని తెలియచేస్తారా?

Sri K. Brahmananda Reddy :- The Joint Staff Council was constituted in May 1961, under G. O. Ms.No. 585 dated 15-5-1961.

Sri K. Rajamallu (Chinnur) :—What was the additional relief given to the State Government employees so far from May 1961 to be in line with the Government of India ?

[illegible]:—It is too broad a question. If a [illegible] is put, I will answer about additional relief given.

శ్రీ [illegible] నారాయణరెడ్డి ([illegible]) :—దీని స్టాటస్ ఎడ్వయిజరి బాడీ [illegible] వున్నదా?

[illegible] Reddy :—It will be essentially advisory. The [illegible] will be empowered as far as possible to [illegible] discussion without further reference to the [illegible] matter having financial repercussions will need the [illegible] Government and Government will always have the right [illegible] decision it deems fit, after due notice to the council [illegible] its views.

శ్రీ [illegible] ఈశ్వర్లు ([illegible]) :—జాయింటు స్టాఫ్ కౌన్సిల్‌లో [illegible] ఏకగ్రీవంగా పాసు చేసిన తీర్మానాలను ప్రభుత్వం ఎందుకు అమలు చేయటంలేదు?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—ఏకగ్రీవంగా చేసినా తన ఇష్టం వచ్చినట్టు చేసే [illegible] ప్రభుత్వానికి వుంది. అన్ని విషయాలు, ఫైనాన్స్‌కు సంబంధించి కూడా అనేక విషయాలు ఆలోచించి ఏమి చేయాలని నిర్ణయించే రైట్ ప్రభుత్వానికి వుంది. [illegible] దీర్ఘంగా ఆలోచించవలసి వుంటుంది.

శ్రీ [illegible] ఈశ్వర్లు :—ప్రభుత్వమునకు రైట్ వుందని తెలుసు. అయినా [illegible] మొదలైన బాధ్యతగల వారు వుండి [illegible] విషయాలను ప్రభుత్వం ఆలోచించటం ఏమిటి?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—గవర్నమెంటుకు ప్రతి దానిలోనూ రైట్ వుంది. చీఫ్ సెక్రటరి వ్రాసినంత మాత్రాన, ఫైనాన్స్ సెక్రటరి వ్రాసినంత మాత్రాన వాటినన్నిటిని ప్రభుత్వం అంగీకరించాలని లేదు. ఏకగ్రీవంగా వచ్చిన [illegible] ప్రభుత్వం తగినంత వెయిట్ ఇస్తుంది.

శ్రీ వి. [illegible] :—అలా పాస్ చేసిన తీర్మానాలను అంగీకరించటం కాని, నిరాకరించటం కాని, లేదా ఆలోచనలో వుండటం కాని వీటికి ఏదైనా ఒక టైమ్ లిమిట్ [illegible] ప్రభుత్వం పరిశీలన చేయటానికి ప్రయత్నిస్తారా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—టైమ్ లిమిట్ అనేది లేదు. ప్రభుత్వం అన్నిటి గురించి ఆలోచించి తగుచర్య తీసుకొంటుంది. As resolutions come, they are examined and action is taken.

శ్రీ వి. విశ్వేశ్వరరావు (మైలవరం) :—మంత్రిగారు ఇంతకుముందు 124 తీర్మానాలు వచ్చినట్లు వాటిలో కొన్నిటిని అంగీకరించినట్లు, కొన్ని నిరాకరించినట్లు కొన్ని ఇంకా ఆలోచనలో వున్నట్లు తెలిపారు. ఆ తీర్మానాలు ఎప్పుడు పంపబడ్డాయో ఆ తేదీ చెప్పగలరా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—ఆ వివరాలు నావద్ద లేవు. Date of Resolution, when action taken ఆ వివరాలు నా వద్దలేవు. వచ్చిన 124 రిజల్యూ

షన్స్‌లో 37 ను ప్రభుత్వం అంగీకరించిందని, 15 ఒప్పుకోలేదని, 21 ఇంకా ఆలోచనలో వున్నాయని, ... ఈ ఇన్ఫర్మేషన్ మాత్రమే నా వద్ద వుంది.

శ్రీ ఎ సర్వేశ్వరరావు (ఏలూరు) :— ఈ తీర్మానాలు Cabinet కు పోనవసరంలేదని చెప్పారు. కాని, Joint Staff Council అనేటటువంటి ఇంత పెద్ద సంస్థలో, చాలా బాధ్యత గలవారు, చాల దిట్టమైనటువంటి వారు ఉన్నప్పుడు, వారు అనవసరమైన విషయాలు కూడా చర్చించి తీర్మానాలు చేస్తారా అని అడుగుతున్నాను.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి.— వారికి మొదట ఆ విషయము తెలియక తీర్మానం చేసి ఉండవచ్చు. ఆ position examine చేసిన తరువాత ఆ resolution అనవసరమని అనుకోవచ్చు.

శ్రీ టి. కె. ఆర్. శర్మ:— ఇటువంటి Councils జిల్లా level లో కూడా ఏర్పాటు చేయడానికి ఆలోచన ఉన్నదా?

Sri K. Brahmananda Reddy:— The matter requires consideration.

శ్రీ వి. సత్యనారాయణ (పెన్గొండ):— ఇప్పుడు 40 పైచిల్లర వరకు తీర్మానాలు ప్రభుత్వము ఆమోదించలేదని అన్నారు. వాటిలో financial implications ఉన్నటువంటివి గాని, Cabinet కు పోయినవి గాని ఉన్నాయా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:— రెండూ కూడా ఉండవచ్చు.

శ్రీ ఎం. పిచ్చయ్య (పాయకారావుపేట):—ఈ తీర్మానాలన్నీ ప్రభుత్వము పరిశీలించిన తరువాత వాటిని అంగీకరించడము గాని, అంగీకరించకపోవడం గాని జరుగుతున్నదని అన్నారు. కాని, ఇవి Cabinet కు కూడా పరిశీలనకు పోతున్నప్పుడు, మరి వీటిని పరిశీలించుటకు ప్రత్యేక కమిటీలు వేస్తారా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:— వాటిలో పెద్ద విషయాలేవైనా ఉంటె, అవి Cabinet కు కూడా రావచ్చు. కాని, ప్రతి విషయము Cabinet కు రావాలని లేదు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (సత్తెనపల్లి):— ఈ తీర్మానాలన్నీ మరల ప్రభుత్వము పునరాలోచన చేస్తారు, అవి mandatory కాదు. Actuisory మాత్రమేనని అన్నారు. వీటిని ప్రభుత్వముఆమోదించక పోవడమంటె, అది Political differences మీదనా, financial commitments వల్లనా, (ఎక్కువ ఖర్చు అవుతుందని) లేక organisation difficulties ఉన్నాయనా, ఏ కారణం చేత వాటిని reject చేస్తారు?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:—దీంట్లో political differences ప్రసక్తి లేదు. వారుకూడా అందులోకి పోకుండా ఉంటె బాగుంటుంది.

శ్రీ ఉ. పావనయ్య (సిడుమోలు):— కొన్ని resolutions ను తిరస్కరించామని చెప్పారు. వాటి స్వభావము మాకు తెలియదు. కనుక, దయచేసి

అ తిరస్కరించిన వాటిలో, ఒక resolution ను మంత్రి గారు చూచి పరిశీలించాలని కోరుతున్నాను.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:— అవి నాదగ్గర లేవండి.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు:— వాటిని Cabinet level లో పరిశీలించడం జరగదు అని అంటున్నారు. మరి గవర్నమెంట్ సెక్రటరీస్ Staff Council representatives, ఇట్లాంటి వాటిలో పాల్గొని ఒక తడవ unanimous గా ఒక నిర్ణయం చేసినప్పుడు, మళ్ళీ అదే సెక్రటరీ గారే, గవర్నమెంటు level లో సెక్రటరీగా వారి గదిలో కూర్చొని మళ్ళీ ఆ తిరస్కారాలను రాస్తున్నారు చేసినటువంటి సందర్భాలు కూడా ఉన్నాయా? మరి Cabinet level లో వాటిని పరిశీలించనప్పుడు, ఆ గవర్నమెంటు లెవల్ లో, ఈ సెక్రటరీలు గా వారే దాన్ని మార్చి వేస్తారు?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:— ఇప్పుడు, అక్కడ Chief Secretary గారు, Finance Secretary గారు ఉన్నారు. Joint Staff Council members ఏదో తీర్మానం చేస్తారు. ఆ తరువాత అది ఆ concerned department కు పోతుంది. వారు examine చేస్తారు. వారు examine చేసిన తరువాత, ఒకొక్కప్పుడు వారి ఆ concerned మంత్రితోనే సరిపోతుంది, ఒకొక్కప్పుడు Chief Minister దగ్గరకు పోవలసి ఉంటుంది. ఒకొక్కప్పుడు Finance Minister కు పోవలసి ఉంటుంది. ఇది కాని పెద్ద విషయమైతే, cabinet కు పోవలసి యుంటుంది. Each matter has to be decided on the merits of each resolution.

శ్రీ గొన్నేటి విశ్వనాథం (మాడుగుల):— మా ఉద్దేశ్యం అడిగింది, సెక్రటరీ వాళ్ళందరు అక్కడ council లో ఒప్పుకుంటారా, అటువంటప్పుడు, మరి దానిని పునరాలోచించవలసిన అవసరమేమిటి అని. కనుక, అక్కడ నిర్ణయం చేసేటప్పుడు, ఈ సెక్రటరీలు ఏమైనా mental reservation తో ఒప్పుదల చేసుకొంటారా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:—Mental reservations ఏమీ లేవు. అక్కడ prima facie ఒప్పుకొని ఉండవచ్చు. మళ్ళీ ఆలోచించుకొని మార్చుకొని ఉండవచ్చు. చెప్పలేము.

శ్రీ ఎ. రామచంద్రారెడ్డి (భోనగిరి):— 40 recommendations ను ప్రభుత్వము తోసివేసిందన్నారు. మరి అవి cabinet కు కూడ పోవన్నారు. కనీసం ఆ 40, లో 1,2 అయినా కూడా cabinet కు రాలేదా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:—మొత్తము 40 recommendations తోసివేయలేదండి. తోసివేసినవి 15, accept చేసినవి 37. సాధారణంగా ఇవి cabinet కు పోవలసిన అవసరం లేదని మనవిచేశాను ఏదైన పెద్ద financial commitment ఉన్నప్పుడు గాని లేక ఏదైనా fundamental విషయం ఉన్నదనుకొంటే అప్పుడు అవి cabinet కు పోవలసి ఉంటుంది. లేకపోతే the concerned deparment or the concerned Minister will take a decision.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—ఇప్పుడు సెక్రటరీస్ అక్కడ [illegible] రవుతున్నారు. అటువంటప్పుడు వాళ్లు అక్కడ prima facie, ial గా ఒప్పుకొని, నిర్ణయం చేసిన తరువాత మరల దాంట్లో ఏవిధంగా మార్పు వస్తుంది. దానికి initiative ఎక్కడనుంచి వస్తుంది దానిని మార్చవలసిన అవసరం ఎందుకు వస్తుంది?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:—Chief Secretary గారు, Finance Secretary గారు దాంట్లో ఉన్నంత మాత్రాన, వారు అక్కడ ఒప్పుకొన్నదంత గవర్న మెంటువారు ఒప్పుకోవాలని ఎక్కడా లేదు. డిపార్టుమెంటు వారు [illegible] చూడవలసి యుంటుంది.

శ్రీ కె. రాజమల్లు:—ఏదైతే ఒప్పుకొనబడిందో దాంట్లో major portion of the dearness allowance తోటి merge చేయడం అనేది ఉన్నదా?

Sri K. Brahamanda Reddy:—That was made long before. 1951 లోనె జరిగింది. That G. O. was issued even before consulting the joint staff council.

CONSTRUCTION OF BUILDINGS FOR MINISTERS IN BEGUMPET.

1809—

*2078 Q.—*Sri P. Rajgopal Naidu [illegible] Ramachandra Rao Deshpande*] (*Narayankhed*): Will the hon. the Chief Minister be pleased to state:

(*a*) whether there is any proposal with the Government to construct buildings for Ministers in Begumpet;

(*b*) if so, the number of buildings; and

(*c*) the estimated cost of each building?

Sri K. Brahmananda Reddy:—

(*a*) Yes, Sir;

(*b*) Six (6);

(*c*) the expenditure on each building has been limited to about a lakh of rupees.

శ్రీ ఎ. రామచంద్రారెడ్డి:—ఈ emergency ని దృష్టిలో పెట్టుకొని వాటిని తాత్కాలికంగానైనా ఆపరా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:—ఆపామండి, ఈ emergency ని దృష్టిలో పెట్టుకొంటే, అవి ఆపబడినాయి. లేకపోతె, ఆ buildings [illegible] వచ్చేవి. ఇప్పుడు మంత్రులున్న వాటిలో అయిదు మాత్రమే Government buildings [illegible] rented buildings, President, Speaker ఉన్నవి కాక. వాటికి [illegible] ఉన్నాయని చెప్పి అరడజను buildings, ఒక్కొక్కటి లక్ష

రూపాయలకు మించకుండా, కట్టుకొంటే బాగుంటుందని నిర్ణయం చేసినా స్థలము లేదని కొన్నాళ్లు అట్లనే వుండిపోయినది. ఇప్పుడు, Chief Secretary గారు, Chief Justice గారు, Education Minister గారు ఉన్నటువంటి compound లో కట్టుకొనడానికి అవకాశమున్నదని నిర్ణయించేశారు. ఉత్తరువులు కూడా ఇచ్చినాము. Plans and estimates కూడా తయారు అయిపోయినాయి. అయిన తరువాత, emergency సందర్భం వచ్చేటప్పటికి, ప్రస్తుతానికి అది నిలుపుదలచేస్తే బాగుంటుందనుకొని నిలిపివేయడం జరిగింది. కాని, మళ్లీ దానిని revive చేయాలని అనుకొంటున్నాము.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు :—ఇదివరకు emergency వల్ల నిలిపివేశారన్నారు. ఇప్పుడు మళ్లీ revive చేయాలనుకొంటున్నారంటే, emergency ని relax చేసి కట్టాలనే అభిప్రాయానికి వచ్చారా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—Emergency relax చేయడం అనేది దీనికి criterion కాదండి, ఈ buildings కట్టడానికి పరిస్థితులు ఉన్నాయా లేదా అనేది ఆలోచించాలి.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు :—Emergency వల్లనే ఈ buildings కట్టలేదని చెప్పారు. మళ్లీ ఈ buildings కట్టడానికి పరిస్థితులు వచ్చినాయి అంటే, ఈ emergency కొంత relax అయి ఉండాలి కదా. Relax అయిందని చెప్పితే కానీ కట్టుకొంటామని చెప్పడానికి వీలవుతుంది.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—మేము ఇంకా ఆ నిర్ణయానికి రాలేదండి. మళ్లీ ఆ ఉద్దేశ్య పరిస్థితులు ఉన్నాయా లేవా, మళ్లీ ఇప్పుడు వాటిని కట్టడము అవసరమా లేదా అనేది ఆలోచించి కట్టడం అవసరమైనప్పుడు, ముందు రోజులలో ప్రభుత్వము ఆలోచించవచ్చు.

శ్రీ ఎ. సర్వేశ్వరరావు :—బేగంపేటలో భవనాలు కట్టాలని అంటున్నారు. అవి సాధ్యమైనంతవరకు విమానాశ్రయానికి దూరంగా ఉంటే మంచిదేమో, మంత్రులకు రక్షణ దృష్ట్యా.

(No answer)

MAINTENANCE EXPENDITURE ON THE GUEST HOUSES—LAKE VIEW AND DILKUSHA.

1310—

*4278 *Q.—Sri A. Sarveswar Rao* :—Will hon. the Chief Minister be pleased to state :

the annual maintenance expenditure on the Guest Houses—Lake View and Dilkusha for the years 1961-62 and 1962-63 ?

Sri K. Brahmananda Reddy :

		1961-62 Rs. NP.	1962-63 Rs. NP.
Lake View Guest House	..	67,467.09	66,498.33
Dilkusha Guest House ..	..	51,991.04	58,280.25

The above figures include expenditure incurred on: (a) catering (b) establishment (c) maintenance of furniture, (d) maintenance of buildings, and (e) miscellaneous charges.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :— 1961–62 లో Lakeview guest House కు establishment కు రు. 43,4.., ఫర్నిచరు వగైరాలకు రు. 8,416; maintenance of the Buildings కు రు. 4485 లు — అంటే రు. 67467 ల expenditure లో 43 వేల పైచిల్లర establishment కు, 8 వేల పైచిల్లర maintenance of furniture and other furnishings కు 4 వేల పైచిల్లర maintenance of buildings కు అన్నారు. 1962–63 లో రు. 66198 అన్నారు corresponding establishment charges వగైరా ఉన్నవి. రెవిన్యూ కూడ అదే పరిస్థితి ఉన్నది.

శ్రీ ఎ. సర్వేశ్వరరావు :— ఆ గెస్టుహౌసుల్లో వసతికి ఎటువంటి అర్హతలు కలిగి ఉండాలి ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :— Lakeview Guest House లో గవర్నమెంటు వారు ఆతిథ్యమిచ్చే State Guest ఉంటారు. దిల్‌ఖుషులో కొంతమంది paying guest, కొంతమంది non-paying guest గాను ఉంటారు.

ఒక గౌ॥ సభ్యుడు :— ఆ గెస్టుహౌసులో ఖర్చు గురించి చెప్పారు. గత రెండు సంవత్సరాలలో వచ్చిన ఆదాయం ఏమిటి ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :— గత రెండు సంవత్సరాలలో Lakeview Guest House కు రు. 27 వేల పైచిల్లర ఆదాయం వచ్చింది. దిల్‌ఖుషలో రు. 46 వేల పైచిల్లర వచ్చింది.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు :— Lakeview Guest House లో establishment పైన ఎక్కువ ఖర్చు అవుతోంది. అక్కడ ఆఫీసర్సు—సెక్రటరీస్, under secretaries ఎవరైనా ఉంటారా? ఎంతరున్నారు ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :— అది కాదు; చాలమంది Reception Officers ఉంటారు; వారిక్రింద ఒకరిద్దరు సూపరింటెండెంట్స్ ఉంటారు. పది పన్నెండు మంది వంట చేసేవారున్నారు; వారు ఆ గెస్టుహౌసులో నేకాదు, గవర్నమెంటు పార్టీస్ మొదలైన వాటికి వంట చేస్తుంటారు.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు :— ఈ establishment charges విపరీతంగా కనబడుతున్నవి ? తగ్గించే మార్గం లేదా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :— ప్రతిసారి — అనవసరం అనుకొన్న వారిని తగ్గిస్తూనే ఉన్నాము.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— స్టేట్ గెస్టులు ఎవరు ? ఎంతకాలం ఉండి దయచేయరా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :— ఉదాహరణకు — స్టేట్సు ఇతర రాష్ట్రాలనుంచి వచ్చే మినిష్టర్సు కేంద్ర మంత్రులు, డిప్యూటీ మంత్రులు, ఇంకా పెద్దలు, hon Guestes అటువంటివారు.

శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్య :—డబ్బు వసూలు చేస్తారా ?

Sri K. Brahmananda Reddy :—No State Guest Pays.

శ్రీ తెన్నేటి విశ్వనాథం :—Lake View Guest House లో ఒకటిన్నర సంవత్సరాల క్రిందట Film Festival కు వచ్చిన Actors, Actresses—పృధ్వీరాజు మొదలైనవారు వస్తే guests క్రింద తీసుకున్నారటగదా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :— లేదండి Subject to correction ఒకవేళ అటువంటి వారికి ఇస్తే డబ్బు తీసుకొని యుంటారు.

శ్రీ కె. రాజమల్లు :—అక్కడ మొత్తం Hired Furniture అన్నారు— నిజమేనా? పర్మనెంటుగా ఎందుకు కొనలేదు.

Sri K. Brahmananda Reddy :—I do not think there is hired furniture in the Lake View Guest House.

Sri K. Rajamallu :—It is mentioned so in the reports that the furniture there is hired furniture.

Sri K. Brahmananda Reddy :—Whenever there is a big function and when the furniture there is not sufficient for the purpose, probably they will hire furniture for the purpose. But no hired furniture is kept there permanently.

శ్రీ జె. మల్లారెడ్డి (సుల్తానాబాద్) :—All India Congres President, పి. సి. సి. ప్రెసిడెంట్సు స్టేటు గెస్టుస్ క్రిందకు వస్తారా ?

Sri K. Brahmananda Reddy :—The All India Congress President is a dignitary, he is a State Guest.

Applications for old age pensions from Vijayawada Town

1811—

*3761 *Q.—Sri T. V. S. Chalapathirao (Vijayawada-South)* :—Will the hon. Minister for Finance and Co-operation be pleased to state :

(*a*) how many applications for the grant of Old-age Pensions were received from Vijayawada Town ;

(i) from amongst the males ;

(ii) from amongst the females ; and

(*b*) how many applicants from Vijayawada Town were granted Old Age Pensions ;

(i) among the males ?

(ii) among the females ?

Sri K. Brahmananda Reddy :—

(*a*) (i) 12.

(ii) 3.

(b) (i) 9.

(ii) 2.

పురుషులు 12, స్త్రీలు 3 విజయవాడ టౌను నుంచి దరఖాస్తు చేసినవారు. గ్రాంటు చేసింది పురుషుల అప్లికేషన్సు 9; ఆడవారికి 2. మొత్తం అప్లై చేసిన 15 మందిలో 11 గురికి ఇచ్చారు.

శ్రీ టి. కె; ఆర్. శర్మ :—ఈ అప్లికేషన్సు పెట్టుటలో ఉండే ఇబ్బందుల గురించి ఇంతకుముందు ఈ హౌసులో చాలసార్లు తెలియ జేశాము. Printed Forms లేకపోతే, Pro-forma Cyclo-style చేసిన forms ఇస్తే కలెక్టర్సు, తహసిల్దార్సు తీసుకొనుటలేదు. Printed forms లో లేదు కాబట్టి reject చేస్తున్నారనే విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా ? వస్తే ఆ విధంగా insist చేయకుండా చూస్తారా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—అటువంటి కంప్లైంట్సు ఈ మధ్య రాలేదు. స్కీము ఆరంభించినప్పుడు ఫారమ్సు మొదలైనవాటికి ఇబ్బందికి కలిగినది. ఇప్పుడు ఆ ఇబ్బందులులేవు. Printed forms, కలెక్టర్సుకు తాసిల్దార్సుకు పంపబడినవి.

శ్రీ ఎ. రామచంద్రారెడ్డి :—విజయవాడలో ఒక లక్ష జనాభాకు పైన ఉన్నచోటు, అంగవిహీనులు, కళ్లు, కాళ్లు లేనివారు ఎక్కువ సంఖ్యలోలేరా ? లేక ఈ స్కీము గురించి సరైన అడ్వర్ టైజ్‌మెంట్ లేక ఎవరికీ తెలియక ఎక్కువ అప్లికేషన్సు రాలేదా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—ఇది అంగవైకల్యం గురించి కాదు, Oldageని గురించి. 65 ఏళ్లు దాటినవారికి, నిరాధారంగా ఉన్నవారికి వర్తిస్తుంది. రూల్సుకు లోబడి ఉండాలి.

శ్రీ ఎ. రామచంద్రరెడ్డి :—విజయవాడ వంటి పట్టణములో 65 సం॥లు దాటినవారు గణనీయమైన సంఖ్యలో ఉండవచ్చును. కాని అడ్వర్ టైజుమెంటు లేక, ఎక్కువ మందికి తెలియకపోవటం వల్ల అప్లికేషన్సు పెట్టుకొనుట లేదా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—కొంతమందికి తెలిసియుండక పోవచ్చును. వారు ఇకముందు అప్లై చేస్తే ఇస్తారు కదా?

శ్రీ డి. సీతారామయ్య (మదనపల్లి):—మొదట యిచ్చిన insturctionsలో 70 సంవత్సరాలకు పైబడి వుండాలన్నది, దానిని మార్చి బడ్జెటు సెషనులో 60 సంవత్సరములకు లిమిట్ చేస్తున్నామని మంత్రిగారు సెలవిచ్చారు. కాని క్రింది ఉద్యోగులు — మదనపల్లి, వాయల్‌పాడు, చిత్తూరు ప్రదేశాలలో 70 సంవత్సరములకు పైన వున్నవారి అప్లికేషన్ విచారణకు తీసుకొంటామన్నారు. అవికూడ విచారణ చేయకుండ 6 నెలలు, 7 నెలలు, 1 సంవత్సరం కూడ గడుపుతున్నారు. రెండు మూడు వందలు అప్లికేషన్సు వస్తే ఒకదానికి కూడ పైకి పంపించలేదని తెలుస్తోంది. అది విచారణ జరిపిస్తారా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :— విచారణ అనవసరం. మొదట 70 సం॥ లు అన్నాము. తరువాత 65 సంవత్సరములు చాలునని చెప్పాము. దానిని తప్పక అమలుపరచి తీరాలి. ఏజ్ విషయంలో యిబ్బందులున్నవని శాసనసభలో చాల మంది గౌరవ సభ్యులు చెప్పారు. బర్త్ సర్టిఫికేటా? మెడికల్ సర్టిఫికేటా?— ఇటువంటివన్నీ వున్నాయి. ఆ విషయంలో యిదివరకు వున్న కఠినత్వం relax చేయుట జరిగింది.

Pension Cases

1812—

*4649 Q.—*Sri K. Rajamallu* :—Will the hon. Minister for Finance and Co-operation be pleased to state :

(*a*) the number of pension cases pending—over one year; and two years; and

(*b*) the number of pension claims received during the year 1962-63, and the number of cases, in which anticipatory pension has been sanctioned ?

Sri K. Brahmananda Reddy :—

(*a*) 164
267.

(*b*) 4,279
66.

శ్రీ కె. రాజమల్లు:—అధ్యక్షా, పోయిన సంవత్సరం డిస్పైజ్ చేసిన పెన్షన్ కేసులకు చెందిన వారిలో ఐ. సి. ఎస్. ఆఫీసర్స్ ఎంతమంది ఉన్నారు?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:—పెన్షన్ కేసెస్ ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్‌వారు చూస్తారు. పెన్షన్ కేసెస్ డిస్‌పోజ్ ఆఫ్ చేయుటంలో కొంత డిలే అవుతుండటం చేత స్పెషల్ ఆఫీసర్‌ను అపాయింట్ చేయటం జరిగింది. జూన్ ఆఖరుతో వారి టరమ్ అయిపోగా, వారి టరమ్ ఇంకా ఎక్స్‌టెండ్ చేయమని మన ఎస్టిమేట్స్ కమిటీవారుకూడ సిఫార్సు చేశారు. వారి టరమ్ సెప్టెంబరు 63 ఆఖరు వరకు ఎక్స్‌టెండ్ చేయబడింది. ఇప్పటికి చాలా కేసెస్ డిస్‌పోజ్ ఆఫ్ చేశారు. ఏప్రెల్ 63 వరకు 3385 కేసులలో 3118 కేసులు డిస్‌పోజ్ ఆఫ్ చేసినారు. ఇంకా పరిష్కరింపబడవలసిన కేసులు 267 ఉన్నవి. వీటిని త్వరగా పరిష్కరించటానికి - పెన్షన్ తీసుకొనేవారి లోపంవల్ల అనుకోండి, డిపార్టుమెంట్ ఎడ్మినిస్ట్రేషన్ లోపం వల్ల అనుకోండి, ఇన్‌కరెక్ట్ ఇన్‌ఫర్మేషన్ వల్ల అనుకోండి, ఇంకా ఏవైనా ఇతర కారణాల వల్ల అనుకోండి-కొంత ఇబ్బంది కలుగుతోంది. ఏమైనా, ఇవన్నీ పరిశీలించి త్వరితంగా యీ పెన్షన్ కేసులన్నీ పరిష్కారం చేయటానికి ప్రయత్నం చేస్తాము.

శ్రీ టి. బాలకృష్ణయ్య (సత్యవేడు) :—అధ్యక్షా, ఈ పెన్షన్స్ శాంక్షన్ చేసే అధికారం కలెక్టర్‌కు ఉన్నదా? లేక ఇక్కడ ప్రభుత్వానికి ఉన్నదా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:—కలెక్టరుకు లేనండి. మొదట హెడ్ ఆఫ్ ది ఆఫీస్, తర్వాత హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ అక్కడ నుండి సెక్రటేరియట్‌కు వస్తుంది.

శ్రీ ఎన్. అమరనాథరెడ్డి (వాయలపాడు):—మద్రాసు రాష్ట్రంలో డిప్యూటీ తహశీల్‌దార్లతో ఒక సెపరేట్ డిపార్ట్మెంట్ ఏర్పాటు చేసి యీ పెన్షన కేసెస్ డిస్‌పోజ్ ఆఫ్ చేస్తున్నారు. ఇందుకు రెవిన్యూ సైడ్‌న పెన్షన్ కేసెస్ పరిష్కారానికి సెపరేట్ డిపార్ట్మెంట్ ఏర్పాటుచేస్తారా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:—అది అవసరమని నేను అనుకోను. అసలు మద్రాసు రాష్ట్రంలో ఏమి జరుగుతున్నదో తెలియాలికదా —

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—అధ్యక్షా, ఆంధ్ర ఏరియాకు సంబంధించిన ఎకౌంటెంట్ జనరల్ ఆఫీసు మద్రాసులో ఉండటం వలన, యీ పెన్షన్‌కు సంబంధించిన కాగితాల కదలికలో చాలా ఆలస్యం జరుగుతున్నది. ఉద్యోగి ఒక సంవత్సరానికి రిటైర్ అవుతాడనగానే-అతని పెన్షన్‌కు సంబంధించినకాగితాలన్నీ తయారుచేస్తే బాగుంటుంది. ఆ విషయం ఆలోచిస్తారా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:—మద్రాసులో ఉన్న ఎ. జి. ఆఫీసు ఇక్కడకు తీసుకురావటానికి ప్రయత్నం చేస్తున్నాము, అందుకు కావలసిన ఎకామడేషన్ చూస్తున్నాము. ఉద్యోగి రిటైర్ అయ్యే సమయానికి ఒక సంవత్సరం ముందే, అతని పెన్షన్ కు సంబంధించిన కాగితాలన్నీ తయారుచేయవలసిందిగా హెడ్స్ ఆఫ్ ఆఫీసెస్‌కు ఉత్తరువులివ్వబడినవి. ఆ కాగితాలు హెడ్ ఆఫ్ ది డిపార్టుమెంట్‌కు రావాలి. ఇన్‌కంబెంట్స్ యొక్క డిటేల్స్ కొన్ని ఉన్నవి. ఈ ఇబ్బందులున్నవి. ఏమైనా, ఉద్యోగి రిటైర్ అయ్యే సమయానికి, మనం అతనికి పెన్షన్ ఇచ్చే పరిస్థితి ఉండాలన్నది గమనించే అందుకు ప్రయత్నం చేస్తున్నామని మనవి చేస్తున్నాను.

శ్రీ పి. సుబ్బయ్య (ఎర్రగొండిపాలెం):—అధ్యక్షా, ఉద్యోగులు రిటైర్ అయ్యే సమయానికి వారివద్ద ఏమీ డబ్బు ఉండదుగనుక, పెన్షన్ రావటంలో ఆలస్యమయితే, చాలా ఇబ్బంది పడతారు కాబట్టి, ఉద్యోగి రిటైర్ అవగానే—అతని పర్మినెంట్ ఉద్యోగాన్ని అయినా వెంటనే కన్‌సిడర్ చేసి, దాంట్లో పెన్షన్ అతనికి ఇవ్వటానికి ప్రభుత్వం కృషి చేస్తుందా? అతను రిటైర్ అయ్యేనాటికి అతడు ఏ సర్వీసులో ఉన్నాడు?, ఎప్పుడు ప్రమోట్ అయినాడు?, ఎప్పుడు పర్మినెంట్ అయినాడు— అన్నది నెమ్మదిగా ఆలోచించి, దానిప్రకారం తర్వాత పర్మినెంట్‌గా ఇచ్చే పెన్షన్ నిర్ణయించవచ్చును. యీలోపల ఆ ఉద్యోగి రిటైర్ అయిన వెంటనే— అప్పటి అతని పర్మినెంట్ ఉద్యోగాన్ని బట్టి పెన్షన్ అతనికి వెంటనే యిచ్చే ఏర్పాటు చేస్తారా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:—రిటైర్ అయ్యే సమయానికి ఉద్యోగస్థునివద్ద డబ్బు ఉంటుందా లేదా అన్నది వేరే విషయం. వారికి పెన్షన్ సకాలంలో ఇవ్వాలన్నది ప్రభుత్వ ఉద్దేశ్యం. ఎక్కడైనా కొంత ఇబ్బంది ఏర్పడి కంప్లయింట్స్ ఉండినపుడో, ఎంక్వయిరీ ఏదైనా పెండింగ్‌లో ఉండినపుడో, లేదా, ఇతర వివ

రాలు రాకపోతేనో— కొంత ఎంక్వయిరీ అవసరమైనచోట ఏంటిసిపేటరీ పెన్షన్ వెంటనే ఇస్తున్నారు. పెన్షన్ కేసులు శీఘ్రంగా పరిశీలించి పరిష్కారం చేయటం ప్రభుత్వముయొక్క ఉద్దేశ్యము.

SANCTION OF OLD AGE PENSIONS IN KURNOOL DISTRICT

1813—

*4837 *Q.—Sri P. Subbaiah* :—Will the hon. Minister for Finance and Co-operation be pleased to state:

(*a*) how many Old Age Pensions were sanctioned in Kurnool District;

(*b*) the talukwise applications sanctioned in Kurnool District; and

(*c*) how many are yet to be sanctioned and what are the reasons for abnormal delay?

Sri K. Brahmananda Reddy :—(*a*) Seventeen persons have been sanctioned pensions under the Old Age Pension scheme of which 8 are males and 9 females.

(*b*) Talukwise sanctions:

Taluk.	*Males.*	*Females.*
Kurnool	5	6
Markapur	..	2
Pathikonda ..	2	1
Nandyal	1	..
	8	9

Total: 17.

(*c*) There are 6 applications pending in the Kurnool District. These applications are pending for want of availability of applicants' verification of age proof, etc. Suitable steps are being taken to sanction the pensions early.

BOOKS SUPPLIED TO THE S.S.L.C. STUDENTS IN KRISHNA ZILLA PARISHAD.

1814—

*2818 *Q.—Sarvasri Pillalamarri Venkateswarlu, T. V. S. Chalapathi Rao* :—Will the hon' Minister for Education be pleased to state:

(*a*) the number of copies of the following books supplied to the Zilla Parishad, Krishna for the use of S.S.L.C. students 1962-63,

(1) Rob Roy (Non-detailed S.S.L.C.).
(2) Tom Brown's School Days.
(3) Lakshmi-Prasadam (Telugu Non-detail).

(b) Whether the above books were supplied through any other agency, if so, why; and

(c) the total number of students on the rolls in the S.S.L.C. Class 1962-63 ?

[The Minister for Excise and Prohibition deputised the Minister for Education and answered the questions).

The Minister for Excise and Prohibition (Sri M. R. Appa Rao) :—

(a) 500 copies on 25-9-1962;

(b) 100 copies on 6-8-1962 and 600 copies on 26-11-1962;

(c) Out of an indent of 400 copies, 236 copies of the surplus stocks have been diverted from the Block Development Officer, Attili and the Municipal Commissioner, Chirala on 24-12-1962 and 18-1-1963 respectively and the balance of 164 books despatched on 13-2-1963 by the Text Book Press.

(d) The above books were supplied through the Authorised Agents only (*viz.*, Zilla Parishads, Panchayathi Samithis, Municipalities, Agency District Educational Officers in Andhra and the District Educational Officers who have jurisdiction in the schedule areas in Telangana and the delegate of the Director of Public Instruction at Yanam); and

(e) The total number of students on the rolls in the S.S.L.C. class during March 1962 in Zilla Parishad, Krishna are 6,384 as against 41,483 in the entire State.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు:—అధ్యక్షా, ఆరు వేల మంది పిల్లలుంటే, 500 పుస్తకాలే సప్లయిచేసి పరీక్ష పాస్ కమ్మంటున్నారు. ఇది ఎట్లా సాధ్యపడుతుంది ? కేవలం 500 మందికి మాత్రమే పుస్తకాలు సప్లయిచేసి, మిగతావారికి పుస్తకాలు సప్లయి చేయటంలో ప్రభుత్వం విఫలమయింది. కాబట్టి, వారందరిని తిరిగి పాస్ చేసే మార్గం ఆలోచిస్తారా ?

Sri M. R. Appa Rao :— The English Non-detailed text "Rob Roy" was first published by the Department for the S.S.L.C. Public Examination in 1961 and 30,000 copies of the text were then printed. 19,967 copies of the non-detailed text were sold during the academic year 1961-62 leaving . . .

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు:—అధ్యక్షా, ఈ ప్రశ్న కృష్ణా జిల్లాకు సంబంధించింది. ఈ సమస్య వచ్చినపుడు మంత్రిగారుకూడ పరిషత్ మీటింగ్ లో ఉన్నారు. నాండిటైల్డ్ బుక్స్ ప్రభుత్వం సప్లయిచేసినవి సరిపోవటంలేదని గోల జరిగినపుడు, ఆ సమస్య రెక్టిఫై చేస్తాగేమోననే ఉద్దేశ్యంతో యీ క్వశ్చన్

పంపాము. కాని ఆ సమస్య రెక్టిఫై కాలేదు. ఈ సంవత్సరం నుండి అయినా సఫిషియంట్ నంబర్ ఆఫ్ బుక్స్ సప్లయి చేస్తున్నారా ?

Sri M. R. Appa Rao :—19,967 copies of the non-detailed text were sold during the academic year 1961-62 leaving a balance of 10,033 copies. The same was prescribed for S.S.L.C. Public Examination again in 1963 and a reprint of 10,000 copies of the non-detailed text was ordered to meet the demand.

Another book "Tom Brown's School Days" was first published for S.S.L.C. Public Examination in 1957 and 50,000 copies were printed then. Only 26,402 copies were sold during the year leaving a balance of unsold stocks which amounted to 23,598 copies in the year 1958-59. The same non-detailed was prescribed in Telangana Area for H.S.C. Public Examination in 1959. Only 5,259 copies of non-detailed book were sold, leaving a balance of 8,339 copies. Again the same English non-detailed text was prescribed for S.S.L.C. Public Examination of 1963 as a measure of economy. So the Government ordered for a reprint of 3,000 copies of the English non-detailed text. The Superintendent, Andhra Pradesh Text Book Press, was informed that the staff may meet the demand on hand in the current year.

The Telugu non-detailed—It is a little big answer, Sir.... ..

Mr. Speaker.—One thing, Mr. Apparao ; you need not read out the whole thing. When a member puts a question, you only answer the point and whatever information he wants you furnish to him. You are not bound to furnish all the information which your Department has given you. Otherwise, we will be wasting much of our time. He is anxious to know only one thing. Whatever has happened last year has happened. At least so far as this year is concerned, will the Government take steps to see that books are supplied in time ? That is his last supplementary.

Sri M. R. Appa Rao :—Yes, Sir.

(శ్రీ) పిల్లలమర్రి వెంకటేశ్వర్లు:—On a point of submission Sir, మంత్రి గారు చెప్పేది అంతా చాల valuable information చాల విషయాలు తెలుస్తాయి. కనుక information అంతా తప్పకుండా యిప్పించమని కోరుతున్నాను.

Mr. Speaker :—I won't allow all that. At that rate, if every hon. Minister goes on reading answers, I do not think we will have enough time. The hon. Minister has read out all the information which has been furnished to him. I do not think over and above that he will be in a position to give any more information. Nor, is he the Minister concerned.

Sri Pillalamarri Venkateswarlu :—Then, the question may be taken up again when the hon. Minister for Education is present in the House.

Mr. Speaker :—Not necessary.

Sri Pillalamarri Venkateswarlu :—He has read so much of information but he has not yet drawn the conclusions. I would request him to draw the conclusions.

Mr. Speaker :—No. no. It will take atleast half-an-hour for him to read the entire thing. He has not yet finished reading the information.

Sri Tenneti Viswanatham :—If the answer is long it may be placed on the Table of the House.

Mr. Speaker :—If it is necessary and if the hon. Members are interested, certainly I will see that it is placed on the Table.

Sri Tenneti Viswanatham :—Certainly, I think so, Sir, because it applies to almost every district.

శ్రీ వి. విశ్వేశ్వరరావు:—మంత్రిగారు చదివినటువంటి information లో 57 సంవత్సరం నుంచి text books కు సంబంధించిన వివరాలు యిచ్చారు. 57 సంవత్సరం నుంచి అచ్చు వేస్తున్నామని list యిచ్చారు. కాని 61-62 లో, 62-63 సంవత్సరంలో వాటిని supply చేయలేక పోయారు. 57 సంవత్సరం నుంచి prescribe చేయబడినప్పటికి supply చేయలేకపోయారు. ఎందువల్ల supply చేయలేదు? పుస్తకాలు లేకుండానే public examinations జరిగాయి ఆ పుస్తకాలలోకూడ ప్రశ్నలు యిచ్చారు. ఆ కుఱ్ఱవాళ్ళు ఎలా వ్రాస్తారని ప్రభుత్వంగాని ఆ Examination Board గాని అభిప్రాయ పడింది. వీటన్నిటిని పరిశీలించారా? ప్రభుత్వ దృష్టికి వచ్చినాయా అని అడుగుతున్నాను.

Sri M. R. Apparao :—I will read out the pertinent conclusion Sir. There are no re print orders for these non-detailed books as there are already 34,210 second hand copies in the market in addition to the 15,000 new copies. అందుచేత మళ్ళి print చేయలేదు. Second hand copies చాల ఉంటాయి. Nondetails కొనాలని compulsory ఏమీ లేదు.

శ్రీ పిల్లలమఱ్ఱి వెంకటేశ్వర్లు :— Second hand copies ఉన్నాయని ప్రభుత్వానికి ఎట్లా తెలిసినది?

శ్రీ ఎమ్. ఆర్. అప్పారావు:—అమ్మినవన్నీ ఏమవుతాయి? From the past experience it is seen that there is a number of copies printed or reprinted and taking into consideration the roll strength many are left unsold. Consequently the books are being re-prescribed as a measure of economy In view of what is stated above, it was difficult to assess the exact requirements in respect of the non-detailed texts especially in higher classes. As all the departmental publications have since been ordered to be continued during 1962-63 reprinting programme will be finalised soon to guard against shortage in future.

శ్రీ వి. విశ్వేశ్వరరావు :—Second hand books ఉన్నాయి కాబట్టి మేము వాటిని prescribe చేశాము అని మంత్రిగారు అన్నారు. మనమంతా చదువుకొన్న వాళ్ళమే. మంత్రిగారికి కూడ అనుభవం ఉన్నది. ఎన్ని second hand పుస్తకాలు ఎంతమంది పిల్లలు చదువుతున్నారో మంత్రిగారికి తెలుసా? లేవు అని జిల్లా పరిషత్‌లో అన్ని meeting లలో చర్చించబడిందనే విషయం మంత్రిగారికి తెలుసునా?

Sri M.R. Apparao :—Generally non-detailed books are bought second-hand. As far as my experience goes, many of my classmates were buying only second hand books—atleast half of them as they were poor students. I also did not buy non-detailed text when I was studying (laughter). We were studying only notes. Every body buys text books but not non-detailed text books. Very few people buy non-detailed texts, Sir. That is the difficulty.

శ్రీ వి. విశ్వేశ్వరరావు:—పుస్తకాలు లేకుండానే non-detail లోని ప్రశ్నలు answer చేయవచ్చునని మంత్రిగారికి తెలుసునా?

శ్రీ ఎమ్. ఆర్. అప్పారావు:—Notes అని print చేస్తారు. Text book ఎవరూ చదువరు. Notes తేలికగా ఉంటుందని అది చదువుతారు.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు:—ప్రతి question కు చెప్పే సమాధానం వేరే supplementary కి దారి తీస్తున్నది. Notes print చేస్తారు కాబట్టి అది చదువుకొని pass అవండి. పుస్తకాలు అచ్చువేయడం ఈ బాధ పెట్టకోకండి అనే ఉద్దేశ్యం మంత్రిగారికి ఉన్నదా?

శ్రీ ఎమ్. ఆర్. అప్పారావు:—టెక్స్టుబుక్స్ చదవాలి. Notes చదవాలి. Notes print చేయకూడదని వీలుంటే law pass చేస్తే మంచిది.

శ్రీ వి. విశ్వేశ్వరరావు:—అటువంటి Law pass చేస్తే బాగుంటుంది.

Mr. Speaker:—Let us not enter into discussion whether text books are better or notes are better. The complaint last year was that sufficient number of books were not supplied. Will the Government take steps to see that such a thing is not repeated this year? If the Government are taking steps in that direction that is enough. There is no need for discussion about what is happening.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు — విశ్వనాధంగారు చెప్పినట్లు ఆ సమాధానం అంతా membersకు supply చేస్తే బాగా ఉంటుంది.

Mr. Speaker :—We will see if it is necessary.

శ్రీ వి. విశ్వేశ్వరరావు :—Examinations అయిపోయినాయి. ఈ పుస్తకాలలోనివి కూడ కొన్ని ప్రశ్నలు వచ్చినాయి. studentes వ్రాయలేకపోయారు అనేది కూడ తెలుసు. ఈ విషయం ఆ బోర్డు cansider చేసినదా?

Mr. Speaker :—What is to be done now with regard to all those student who have not been able to get copies of those books?

శ్రీ వి. విశ్వేశ్వరరావు ;— వాళ్ళంతా పరీక్షలో fail అయ్యారు.

Mr. Speaker :—So, you say that they must all be made to pass What is to be done now? It is too late.

Sri V. Visweswara Rao :—There is a Moderation Committee in the S.S.L.C. Board. Have they taken this factor into consideration?

Mr. Speaker :—Either they did not take the examination at all. Or if they have taken the examination they might have failed. They have to take the examination this year again.

శ్రీ టి. కె. ఆర్. శర్మ:—మంత్రిగారు చెప్పిన సమాధానంతో ఒక చిక్కు సమస్య ఏర్పడింది. పుస్తకాలు లేవు అని మా complaint. అచ్చువేసిన పుస్తకాలు అమ్ముడుపోక సంవత్సరాల కొలది మా దగ్గర ఉండిపోయినాయని వారు చెపుతున్నారు. ఈ సమస్యను తీర్చేటటువంటి పద్ధతి సమితి అనేది ప్రభుత్వం వారు చెప్పాలిగాని పుస్తకాలు వేస్తున్నాము, అవి యివి ఉంటాయని చెపుతున్నారు. ఈ సమస్యను పరిష్కరించడానికి సబబైన విధానం చెపితే బాగా ఉంటుంది.

Mr. Speaker:—That is exactly what the hon. Minister has said. Government will take steps to see that such a thing is not repeated, he said.

PAY SCALES OF ASSISTANT LECTURERS AND DEMONSTRATORS IN POLYTECHNICS.

1815—

*3296 *Q.—Sri V. Visweswara Rao* :—Will the hon. Minister for Education be pleased to state :

(*a*) whether it is a fact that there is a difference in the scales of pay between those who joined in polytechnic colleges as Demonstrators and Assistant Teachers in the year 1962 and those serving previously ;

(*b*) if so, what is the difference in pay ; and

(*c*) why the G.O. was not applied to the seniors working in the polytechnic colleges ?

Sri M.R. Appa Rao :—(*a*) Yes, Sir.

(*b*) The pre-revised and revised scales of Assistant Lecturers and Demonstrators in Polytechnics are given below :—

Assistant Lecturers.		*Demonstrators.*	
Pre-revised	Revised	Pre-revised	Revised
Rs. 150-300	Rs. 260-500	Rs. 120-200	160-10-200

(*c*) The Staff employed prior to the issue of G.O. Ms. No. 1329, dated 16-5-1961 have been continued in the old scales of pay pending fixation of pay in the revised scales. The grant of revised scales to teachers in Technical institutions was under correspondence with the Government of India and the Accountant-General. Orders have since been issued for extending the benefit of the revised scales to all teachers regular or temporary with effect from 28-2-1960 or from the date of their appointment whichever is later. The arrears due to all the eligible teachers were drawn and disbursed to them after satisfying that they are qualified for the posts held by them and that their work is quite satisfactory.

శ్రీ వి. విశ్వేశ్వరరావు:—Correspondence లో ఉన్నదని చెప్తున్నారు. అది ఎంత కాలం పడుతుంది? పూర్వం appoint చేయబడిన వారికి తక్కువ జీతం, G. O. వచ్చిన తరువాత appoint చేయబడిన వారికి ఎక్కువ జీతం యివ్వడం జరుగుతున్నది. ఇది చాలా ఆశ్చర్యంగాను, విచారంగా కూడ ఉన్నది. ఇది వెంటనే సమన్వయ పరుస్తారా?

శ్రీ ఎమ్. ఆర్. అప్పారావు:—అందరికి యిచ్చాము అని చెప్పాము. Orders have since been issued for extending the benefit of the revised scales to all teachers regular or temporary with effect from 23-2-1960 or from the date of their appointment whichever is later.

శ్రీ ఎస్. ఆర్. దాట్ల (అత్తిలి):—Technical subjects teach చేసే వారికి ఒక scale non technical subjects teach చేసే వారికి ఒక scale ఉన్నది. Qualifications, work చేసే hours సమానంగా ఉన్నప్పుడు ఈ తారతమ్యం న్యాయం అని అనుకుంటారా?

Sri M. R. Apparao:—Another question may be put, Sir.

శ్రీ బి. హెచ్. నాగభూషణరావు (వరంగల్):—Qualifications ఉన్నాయి. కొన్ని scales fix చేశారు. ఆ scales ప్రకారం వాళ్ళకు యివ్వడం లేదు. Satisfactory service ఉన్నదని Principal's certificate's యిచ్చారు. Government notice కు తెచ్చిన తరువాత కూడ ఆ scales యివ్వడం లేదు. అటువంటి సమయంలో ఏమైనా action తీసుకుంటారా?

శ్రీ ఎం. ఆర్. అప్పారావు:—G. O. ప్రకారం అమలు జరగలేదని అనుకుంటే, ఆ మాదిరిగా పంపిస్తే విచారిస్తాము.

† Question No. 1816 (*3587-L).

TIRUPATI MEDICAL COLLEGE.

1817—

*3608 *Q.—Sri K.B. Narasappa (Pattikonda)*:—Will the hon. Minister for Health and Medical be pleased to state:

(*a*) whether it is a fact that the Central Government assured financial aid to run a full-time unit of doctors in Tirupati Medical College;

(*b*) if so, the date from which it is going to be implemented;

(*c*) why it is restricted only to Tirupati Medical College; and

(*d*) whether the said aid will be extended to the entire State; or at least to the Sri Venkateswara University area?

The Minister for Health and Medical (Sri Y. Sivarama Prasad):—(*a*) No.

(*b*) to (*d*)—Do not arise.

† Not put and not answered in the House. Hence the question and answer are included in the proceedings at the end of the Question Hour.

శ్రీ కె. బి. నరసప్ప :—అధ్యక్షా, కేంద్రమంత్రి డా॥ సుశీలనయ్యర్ తిరుపతి వైద్యకళాశాలలో పూర్తి కాలము పనిచేయు వైద్యవిభాగము గురించి assurance ఇచ్చారు. రాష్ట్రప్రభుత్వంవారు లేదని అంటున్నారు. కనుక దీని విషయము ఆలోచిస్తారా ?

శ్రీ వై. వి. శివరామప్రసాద్ :—ఇది సెకండు ప్లానులో వుంది. 3 వ ప్లానులో సెంట్రల్ గవర్నమెంటు ఫండ్సు ఇవ్వడానికి వీలులేదు అని అన్నారు. అందుచేత take-up చేయలేదు.

MAHABOOBNAGAR DISTRICT INDUSTRIAL ESTATE.

1818—

*2941 Q.—*Sri P. Mahendranath (Nagarkurnool)* :—Will the hon. Minister for Industries be pleased to state :

(*a*) whether it is a fact that the Government sanctioned different industries to some individuals and supplied the valuable materials or mine ores to them under the Mahaboobnagar District Industrial State during the last two years ; and

(*b*) where and when such industries were started ?

The Minister for Industries (Sri M.N. Lakshminarasayya) :—(*a*) The following industrialists who are engaged in the line of manufacture noted against each were recommended for the release of the materials.

1.	M/s. Hindusthan Thermometers	.. Manufacture of Thermometers.
2.	M/s. Sri Venkateswara Industries	.. Stainless Steel, Hospital ware and surgical equipment.
3.	M/s. Venkateswara Automobile Springs Works.	Automobiles Spring leaves.
4.	M/s. Ramesh Industries ..	.. Surgical Instruments.

(*b*) The industries will be started on the Industrial Estate at Mahaboobnagar as soon as factory buildings are ready.

K. R. K. INDUSTRY IN CHITTOOR TOWN.

1819—

*4255 Q.—*Sri C.D. Naidu (Chittoor)* :—Will the hon. Minister for Industries be pleased to state :

(*a*) is there any industry called 'K.R.K. Industry' in Chittoor town ;

(*b*) what are the products they manufacture ; and

(*c*) what is the amount of aid given by the Government to the said industry so far ?

Sri M.N. Lakshminarasayya :—(*a*) Yes, Sir ;

(*b*) Steel Furniture, Studio equipment and Hospital Equipment.

(*c*) No financial assistance to the above industry under the provisions of the State Aid to Industries Act has so far been granted.

శ్రీ పి.డి. నాయుడు :—అధ్యక్షా, ఈ పరిశ్రమలకు ఏయే raw-material ఇవ్వడానికి ప్రభుత్వము సిద్ధముగా వున్నదో చెప్పగలరా ?

శ్రీ యమ్. యన్. లక్ష్మీనరసయ్య :—అది ప్రత్యేక ప్రశ్న. Loan విషయము అడగలేదు కాబట్టి అది ఇవ్వలేదని చెప్పాను. ప్రభుత్వము వద్ద ఏ raw-material stock వుంటే అవి ఇస్తాము.

Cess for Toddy Trees to the Pattadars in Adilabad Taluk.

1820—

*2900 *Q*.—*Sri Vithal Rao (Adilabad)* :—Will the hon. Minister for Excise and Prohibition be pleased to state :

(*a*) whether the Government are paying the cess for toddy trees to the pattadars regularly in Adilabad taluk and district ; and

(*b*) if not, the reasons therefor ?

Sri M.R. Appa Rao :—(*a*) The cess (Haq-e-malikana) for toddy trees to the pattadars in Adilabad taluk was already paid upto 1957-58. The cess (Haq-e-malikana) for toddy trees to the pattadars in other taluks of the district have to be paid from 1954-62.

(*b*) The reasons for non-payment of the amounts so far are :—

(1) Non receipt of particulars from tree markers.

(2) Non-receipt of statements of number of trees.

The Board of Revenue has been asked to take action against those subordinates who are guilty of default.

శ్రీ కె. యల్. నరసింహారావు (ఎల్లందు) :—అధ్యక్షా, హక్కే-మాలి ఖానా డబ్బుఇచ్చే సందర్భంలో ఇబ్బందులు ఒక్క ఆదిలాబాదులోనే కాదు రాష్ట్రము మొత్తముగానే వున్నది. 1957-58లో వున్న పద్ధతిని మార్చినందువల్ల ఎవరి చెట్టు ఏది అనేది written statement వచ్చిన తరువాతనే ఇవ్వడము జరుగుతోంది. ఇదివరకు ఆపట్టాదారెవరు ఆ పట్టాలో ఉన్న చెట్లు ఎన్ని అని తెల్చుకొని ఇస్తే సరిపోయేది. దానిని మార్చినందువల్ల ఇబ్బందులు వస్తున్నవి. అందుచేత సంవత్సరాలకొద్ది డబ్బు ఇవ్వకుండా ఆపుచేయడము జరుగుతోంది. కాబట్టి ఆ procedure ని relax చేయడానికి ఆలోచిస్తారా?

శ్రీ యమ్. ఆర్. అప్పారావు :—సభ్యులు representation పంపిస్తే ఆలోచిస్తాము.

AUCTION OF NEERA SHOPS.

1821—

*4639 *Q.*—*Sarvasri N. Venkataswami (Paruchuru), P. Shyamsundara Rao (Achanta), G.C. Kondiah (Nellore), S. Vemaiah (Buchireddypalem), E. Ayyapu Reddy (Midthur) and V.K. Audinarayana Reddy (Gooty)* :—Will the hon. Minister for Excise and Prohibition be pleased to state :

the number of Neera shops auctioned this year and the amount of revenue derived in each district in Andhra area ?

Sri M.R. Appa Rao :—A statement showing the particulars is placed on the Table of the House.

Statement placed on the Table of the House.

S. No.	Name of the district.	No. of Neera shops auctioned.	Amount of revenue derived.
(1)	(2)	(3)	(4)
			Rs. nP.
1.	Srikakulam	30	39,764.40
2.	Visakhapatnam	53	37,185.20
3.	East Godavari	114	1,27,400.00
4.	West Godavari	131	1,03,932.40
5.	Krishna	129	1,73,342.00
6.	Guntur	107	1,17,400.40
7.	Nellore	84	88,550.80
8.	Chittoor	46	1,28,934.00
9.	Cuddapah	31	81,224.00
10.	Anantapur	72	6,89,052.00
11.	Kurnool	80	3,47,282.00
	Total ..	8,7	19,31,067.20

Sri E. Ayyapu Reddy :—Now Government has imposed certain restrictions, Sir, regarding this Neera. One of the restrictions is that Neera should not be sold after 2 p. m. and there are certain other restrictions with regard to the pot and liming and all those things. Most of toddy contractors stated that if these restrictions are removed, the income of the Government will be doubled. Will the Government think of removing these unnecessary restrictions ?

Sri M. R. Apparao :—No, Sir.

శ్రీ జి. సి. కొండయ్య:—అధ్యక్షా, నేను ఇదివరకు చెప్పినప్పుడు 2 గంటల పైన అమ్మినట్లయితే కల్లుగా మారుతుందని చెప్పారు. కాని అన్ని ప్రాంతాలలో ఇదేరకముగా జరుగుతున్నారు అని తెలుస్తున్నది. అలాంటప్పుడు ప్రభుత్వము prestiage కోసం పోకుండా toddy ని అనుమతించివ్వాలి. లేకపోతే strict గా అమలు జరుపడానికి తీసుకొంటారా అని అడుగుతున్నాను.

శ్రీ యమ్. ఆర్. అప్పారావు:—2 గంటలవరకే అమ్మాలని, తరువాత అయితే పులిసిపోతుందని చెప్పాము.

శ్రీ టి. బాలకృష్ణయ్య:—అధ్యక్షా, ఈ ప్రశ్నలో నీరాషాపులు అని వ్రాసివుంది. అవి పొరపాటు. Act లో sweet toddy shops అనివుంది కాబట్టి దానిని సవరణచేయాలని తరువాత ఈ నీరా షాపులను పలుకుబడి కలిగిన ఏకొద్ది మందికి మాత్రమే ఇస్తున్నారు. ఎక్కడయితే అవసరము వుందో అక్కడ వీటిని పెట్టడానికి అనుమతిస్తారా? చిత్తూరులో సాయంత్రము 5, 6 గంటలవరకు ఫస్టు క్లాస్ కల్లు అమ్ముతున్నారు.. దాన్ని గురించి పరిశీలించి చర్యతీసుకొంటారా?

శ్రీ యమ్. ఆర్. అప్పారావు:—ఇప్పుడు అమ్మేది sweet toddy. ఇది వరకు కో-ఆపరేటివ్ సొసైటీలున్నచోట ఇవ్వడము జరిగేది. ఇప్పుడు ఎవరు కావాలంటే వారికిస్తాము. 5 గంటలవరకు అమ్మినట్లు మానోటీసుకు తెస్తే చర్య తీసుకొంటాము.

శ్రీ యస్. ఆర్. దాట్ల:—అధ్యక్షా, నీరాషాపులను వేలము వేయడము వల్ల డబ్బు తృప్తికరముగా వస్తోందని అన్నారు. త్వరలో అన్నిగ్రామాలలో వీటిని ఏర్పాటు చేయడానికి సిద్ధపడుతున్నారా?

శ్రీ యమ్. ఆర్. అప్పారావు:—కొన్ని restrictions వున్నవి. జాగరీ సొసైటీలున్నచోట, sugar plant start చేసినచోట, pilots schemes దగ్గర తప్ప, మిగిలిన చోట్ల open చేయడానికి ఏర్పాటు చేస్తాము.

శ్రీ కె. వెంకటేశ్వరరావు (బాపట్ల) అధ్యక్షా, గుంటూరు జిల్లాలో అనేక

చోట్ల open చేయడానికి అనువైన ప్రాంతాలున్నవి. కాని open చేయలేదు. అదనముగా అప్లికేషన్సువస్తే నే అక్కడ ఏర్పాటు చేస్తారా?

శ్రీ యమ్. ఆర్. అప్పారావు:—డిస్ట్రిక్ట్ ప్రొహిబిషన్ ఆఫీసరు దగ్గర పిటిషన్ పెడితే వారు recommend చేస్తారు.

శ్రీ వి. సత్యనారాయణ:—2 గంటలతరువాత పులిసిపోతుంది, నిషేధము అని రూల్సులో వుంది 2 గంటలలోపల నీరా త్రాగిన వ్యక్తులకు 3, 3½ గంట లకు వారి పొట్టలో పులిసిపోవడము జరుగుతోంది. త్రాగినవాసన వస్తోందని arrest చేసి cases పెడుతున్నారు. కనుక నీరా త్రాగినవారిపైన cases వుంటే

అది నీరాగానే గుర్తించి, అటువంటి వారిపైన cases పెట్టకుండా చేసే ఆలోచన వుందా ?

శ్రీ యమ్. ఆర్. అప్పారావు :—నీరా బయటవుండగా పులుస్తుందికాని పొట్టలో పులవదు. దీనికి సంబంధించి cases అట్లా పెట్టినట్లు ఎక్కువ రాలేదు.

శ్రీ వి. విశ్వేశ్వరరావు :—అధ్యక్షా, మునగాల పరగణా పూర్వము కృష్ణా జల్లాలో వుండేది. ఇప్పుడు నల్గొండ జిల్లాలో కలిపారు. కాని తెలంగాణా రూల్సు apply కావడములేదు. కాబట్టి ఏదో ఒక రూలు apply చేసే దానికి ప్రయత్నము చేస్తారా ?

శ్రీ యమ్. ఆర్. అప్పారావు :—అక్కడి యమ్. ఎల్. ఎ. అయిన వాసుదేవరావు గారు represent చేశారు అట్లాగే ఇస్తున్నాము.

శ్రీ జి. సి. వెంకన్న (ఉరవకొండ) :—అధ్యక్షా, 2 గంటల తరువాత కూడ నీరా వచ్చి చేరుతూవుంటుందని అందరికి తెలుసు. 5 గంటలు, 6 గంటల వరకు అమ్ముతున్నారు దీనికిగాను కంట్రాక్టర్సు లంచము ఇచ్చుకోవలసిన పరిస్థితి వస్తోంది. 2 గంటలు అనే restriction తప్పిస్తే లంచము ఇచ్చుకోనే అవకాశము పోతుంది. అది ఆలోచిస్తారా ?

శ్రీ యమ్. ఆర్. అప్పారావు :—Rules ప్రకారము చేయలేదని ప్రభుత్వ నోటీసుకు తెస్తే చర్యతీసుకొంటాము.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు :—మునగాల పరగణా ఇదివరకు కృష్ణా జిల్లాలో వుండుటవల్ల తెలంగాణా రూల్సు apply కాలేదు. ఇప్పుడు తెలంగాణాలో వుండుటవల్ల ఆంధ్ర రూల్సు apply కావడములేదు. నేను కూడ అనేక సార్లు represent చేశాను. అక్కడ నీరా షాపు ఇవ్వబోతున్నారా ? సారా షాపు ఇవ్వబోతున్నారా ?

శ్రీ యమ్. ఆర్. అప్పారావు :—అక్కడ నీరా షాపులు పెట్టబోతున్నాము.

